కింగ్ జేమ్స్ బైబిల్ స్టడీ కరస్పాండెంట్ కోర్సు
ఎ.టి. అగ్రహారం :: గుంటూరు - 522 004
(హైవే ఎవాంజిలిస్టిక్ మినిస్ట్రీస్ పరిచర్య)
బైబిలు పరమైన శిష్యత్వము



# దేవుని చిత్తము

## 7వ పాఠము - దేవుని చిత్తము

చివర గల ప్రశ్నోత్తరి పూర్తిచేసి మాకు తిరుగు టపాలో పంపండి.

"నా జీవితానికి దేవుని చిత్తమును నేనెట్లు తెలిసికొనగలను ?"

ప్రఖ్యాతి చెందిన ఒక బోధకుడు ఈ విధముగా ప్రభోదించెను. తన జీవితముతో దేవుడు దేనిని సిద్ధింప చేయుమని కోరునో దిని ప్రకారము చేసి దానిని సంపూర్ణము చేయునో అట్టి మనుష్యుడే జయశాలియైన మానవుడు. అది ఒక ఉన్నతమైన స్టేట్మెంట్. ఒక మనుష్యుని విజయానికి తన సామాజిక స్థానముగాని, బ్యాంక్ ఖాతా గాని, తన ప్రఖ్యాతి మరియు పరపతి గాని నిజమైన పరిమాణముకాదు. దేవుడు తన్ను ఏదైతే చేయుమని కోరునో దానిని చేయుటయే.

బైబిలు గ్రంథమునందు దేవుని చిత్తమేదో ఒక వ్యక్తి తేటగా తెలుసుకొనునట్లు వివరించుటయే ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము. మరియు దినచర్యగా అట్టి దేవుని చిత్తమును నెరవేర్చుటకు జీవితమును ప్రారంభించుట ముఖ్యోద్దేశము.

1. ఏది దేవుని చిత్తము కాదు ?

   ఎ) దేవుని చిత్తము శారీరక సంబంధమైనది కాదు కాని ఆత్మీయ సంబంధమైనది. అది కొన్ని నియమములతో కాని, భౌగోళిక స్థానముతో కాని లేక ఖచ్చితమైన ఒక పరిచర్యతో కాని ముడబడినది కాదు.
   బి) దేవుని చిత్తము నీ జీవితానికి దేవుని ప్రణాళికతో కలవరపరచునది కాదు. వ్యక్తిగతముగా నీ జీవితము కొరకై దేవుడొక ఖచ్చితమైన ప్రణాళిక కల్గియున్నాడు. నీ జీవితము నందొక్కొక్క పరిస్థితియందు ఖచ్చితమైన మార్గమును చూపుటయే అట్టి దేవుని ప్రణాళిక.

2. దేవుని చిత్తము రెండు విధానములుగా నున్నది.

   1. ఆయన అనుమతించే చిత్తము
   2. ఆయన నడిపించే చిత్తము

దేవుని యొక్క అనుమతించే చిత్తము : తేటగా అర్థము చేసికొన గల్గినట్లయితే దేవుడు తరచుగా మన జీవితములో కార్యములు జరుగునట్లుగా అనుమతించును. ఉన్నతమైన ఉద్దేశ్యములను సంసిద్ధి చేయు నుద్దేశ్యముతో కాదు. లేఖనములందును, బయటను అధికమైన అనుభవములను మనము చూడగలము.

1. సాధారణముగా దేవుడు తన పిల్లలు బాధపడకూడదనే తలంపు కల్గి ఉన్నప్పటికిని వారిని సంపూర్ణులుగా చేయుటకు వారి జీవితములలో బాధలు కల్గుటకు అనుమతించును.

   1 పేతురు 3 : 15–18 1 కొరింథీ 12:6–10 1 పేతురు 5 : 10.

బి) తన కుమారులను నడిపించుటలో మన పరలోకపు తండ్రి ఎట్టి పొరపాటు కూడా చేయడని మనము మొదటి పాఠము (రక్షణ) నందు నేర్చుకొనగల్గియుంటిమి. ఆయన పొరపాటు చేయలేనంత జ్ఞానవంతుడు నిర్దయ లేనంతటి ప్రేమామయుడని తరచుగా చెప్పబడు చుండుటను వింటూ ఉన్నాము.

మత్తయి 7 : 1 రోమా 8 : 28.

2. ఎల్లప్పుడు శ్రేష్ఠమైన మార్గము నెన్నికచేసికొనుటకు మనుష్యులకు తగినన్ని మార్గములను అనుగ్రహించినప్పటికిని దేవుడు సాధారణముగా మనుష్యులు తమ జీవితములో నిర్ణయములను తీసికొనుటకు అనుమతించును.

ఎ) పౌలు యెరూషలేము ప్రయాణము : అ.కా. 21 : 4 – 14
దేవుడు మూడు సార్లు వెళ్ళవద్దని హెచ్చరించినను తరువాత నిర్ణయించుకొనుటకు అవకాశమిచ్చెను. దాని పర్యావసానము (ఫలితము) దెబ్బలు మరియు బందీగా చెరసాల యందుంచబడుట అయినప్పటికిని అనుమతించెను.

బి) దావీదు : వ్యభిచారము నేమాత్రమును దేవుడు సహించడు. కాని దావీదు తన స్వంత నిర్ణయములను తీసికొనునట్లుగా అనుమతించెను. వాటి పరిణామములే చేదైనవి మరియు బాధాకరమైనవి.

సి) మానవునికొక స్వచిత్తమున్నది. దేవుడు రక్షణమార్గముననుగ్రహించి దైవిక జీవితము కొరకై కొన్ని నియమములను యేర్పాటు చేసియున్నాడు. కాని దేవుడనుగ్రహించిన స్వచిత్తమును ప్రయోగించి రక్షణను తిరస్కరించినట్లయిన దేవుడు అందుకు అనుమతించును. తన నిర్ణయములను బట్టి అతడు నిత్యత్వ పరిస్థితుల ద్వారా బాధననుభవించవలసి వచ్చును.

దేవుడు తనకనుగ్రహించిన స్వచిత్తమును అభ్యాసము చేయుటను అనుమతించును. తన నిర్ణయములను బట్టి తాను నిత్యత్వ పరిస్థితుల బాధననుభవించవలసి వచ్చును. గలతీ 6 : 7–8, కీర్తనలు 106 : 15.

3. సాధారణమైన దేవుని చిత్తము : ప్రతి మనుష్యుడు చేయవలెనని దేవుడు ఖచ్చితముగా కోరుకొనె కొన్ని సంగతులు :

ఎ) 2 పేతురు 3 : 9 ప్రకారము ఎవడును నశించుట ఆయన కిష్టము లేదు. నశించిన వారందరు వారేమి చేసినప్పటికిని వారు దేవుని చిత్తమునకు అవిధేయులైన వారే. (కాబట్టి దీని సారాంశము అందరూ రక్షణపొందవలెననెడిదియే దేవుని చిత్తము).

బి) 1 థెస్స. 5 : 18 – అన్ని విషయములందు మనము కృతజ్ఞులమై యుండవలెను.

సి) 1 పేతురు 2 : 13–15 మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును మనము లోబడి యుండవలెను.

డి) రోమా 12 : 1–2 – మనము లోక మర్యాదలననుసరింపక మన మనస్సులు మారి నూతన పరచుకొనుట ద్వారా రూపాంతరము పొందవలెను.

ఇ) 1 థెస్స. 4 : 37 మన పరిశుద్ధతను దేవుడు కోరుచున్నాడు. (ఆయనలో భాగముగా మనకై మనము రూపొందించుకొనవలెను).

ఎఫ్) ఎఫెసీ 6 : 5–8 మనము యేసుక్రీస్తునకు పరిచర్య చేయుచున్నట్లుగా మన సేవ స్వచ్ఛంద తలంపులతో హృదయము నుండి రావలసినదే.

జి) ఎఫెసీ 6 : 5–8 మనము సమయమును సద్వినియోగపరచుకొనవలయును. దుర్వినియోగ పరచుట విడచిపెట్టుము. దేవుడు నీకనుగ్రహించిన అతి కొద్ది సమయమును సహితము సద్వినియోగపరచుకొనుము.

2. నీ జీవితము కొరకైన దేవుని చిత్తమును సంక్షిప్తముగా తెలిసికొనుట : దేవుని కుమారుడును, ప్రభువైన యేసుక్రీస్తు రూపమును ప్రతిబింబించునట్లుగా భూమిపైనున్న ప్రతి యొక్కరికి దేవుని చిత్తము ఏక రీతిగా యుండును.

ఎ) రోమా 8 : 28–29

బి) యోహాను 17 : 20–23

సి) ఎఫెసీ 4 : 13–15

3. నా జీవితమునందు దేవుని ఖచ్చితమైన మార్గమును నేనెట్లు కన్గొందును ?

దేవుని చిత్తమును నెరవేర్చుటకు మరియు ఆయన మార్గములు గైకొనుటకు క్రైస్తవుని జీవితమునందు మూడు కార్యములు కొనసాగుచుండవలెను.

ఎ) పరిశుద్ధాత్మ దేవుడు : ప్రతి విశ్వాసియందు నివసించుచున్న పరిశుద్ధాత్మ తన్ను నడిపించుటకు తన జీవితమునందు స్వేచ్ఛాయుతుడుగా నుండవలసి యున్నది.
గలతీ 5 : 25 యోహాను 16 : 13 1 కొరింథీ 2 : 9–10.

బి) దేవుని వాక్యము : నీ జీవితపు సమస్త అంశములయందు దేవుని వాక్యము సంపూర్ణ అధికారము కల్గియుండవలసియున్నది. దేవుని తలంపులతో నీ మనస్సును నింపుకొనుటకు నేర్చుకొనుము. ఫిలిప్పీ 2 : 5 రోమా 12 : 1-2 యెషయా 55 : 6-11.

సి) స్థానిక సంఘము : సభ్యులను పరిచర్యకు తగినట్లుగా సిద్ధపరచుటకు స్థానిక సంఘము నిర్వహించబడవలసి యున్నది. ఎఫెసీ 4 : 11-12.

1. స్థానిక సంఘముతో సత్సంబంధము కల్గియుండి కొనసాగుట, సభ్యత్వము కలిగియుండుట, చురుకుగా పాల్గొనుట, మరియు సహాయపడుట.
2. పరిచర్య యందును సేవయందును అవసరమైన చోట్ల ఆత్మీయ వరములను ప్రయోగించుట.

4. నా జీవితమునకు దేవుడు ఎట్లు తన మార్గపు వివరములను తెలియచేయగలడు ?

నీ జీవితమునందు ఖచ్చితమైన మార్గములలోనికి ఆయన నిన్ను నడిపించుటకు ముందుగా నీవు ఆయన సాధారణచిత్తమును ఎరుగ వలసి యున్నది. నీ దినచర్య యందు ఆయన సాధారణచిత్తమును నెరవేర్చుటకు ప్రాధాన్య మివ్వవలయును. మరియు ఆయన నిన్ను తన పథకములతో మెట్టు తర్వాత మెట్టుగా నిన్ను నడిపించగలడని నీవు నమ్మవలెను.

తన కొరకై నీవు జరిగించు కార్యములలో తగినన్ని పనులు (క్రియలు) చేయు వ్యక్తిగా నీవుండవలెనని ఆయన అత్యాసక్తి కల్గియున్నాడు. నీవెట్లుండవలెనని ఆయన కోరునో నీవట్లుండుము. అప్పుడాయన నీవేమి చేయవలెనో దానిని నీకు చూపించును మరియు దానిని చేయు సామర్థ్యము నివ్వగలడు.

ప్రాథమిక ప్రశ్నలు :

ఎ) నా జీవితము కొరకైన తన మార్గముల వివరములన్నియు ఆయన ఇప్పుడే నాకెందుకు బయల్పరచాడు?

1. దానిని బట్టి ప్రారంభించుటకు ముందుగనే నీవు అత్యుత్సాహభరితుడు కాగలవు.
2. దానిని చేయటానికి తగిన రీతిగా నీవు సిద్ధపాటు కల్గియుండక పోవచ్చును.
3. దేవుడు కోరిన రీతియైన మనుష్యునిగా నీవుండక పోవచ్చు.
4. నీవు దేనిని చేయ సమర్థుడవో అట్టి సమయమునందు దేవుడు దానిని బయల్పరచి నిన్ను సిద్ధపరచి దానిని చేయుటకు శక్తిననుగ్రహించును.
5. పిల్లలను సాధానణముగా అడిగే ఒక పాత ప్రశ్న చేత దీనిని ఈ విధముగా వివరించ వచ్చును – "నీవు పెద్దవాడైనప్పుడు ఏమి చేయవలెనని/కావలెనని నీవు అనుకొనుచున్నావు ? అమెరికా దేశమునందు 5 సంవత్సరముల వయస్సు కల్గిన చిన్న పిల్లలను ఈ ప్రశ్న ద్వారా సర్వే చేసి వారి జవాబుపై స్థిరపరచినట్లయితే 20 సంవత్సరముల తరువాత ఫైర్‌మెన్, పోలీసులు,

నర్పులగుటకు -?-?-?-?-. సమయము గడిచే కొలది నీవు ఆత్మీయముగా ఎదుగుచూ ఉండగా నీ ఆసక్తులు, తలాంతులు మరియు కోర్కెలు కూడా ఎదుగుచూ మారుచూ ఉండును. నీ జీవితము కొరకై ఆయన ఖచ్చితమైన ప్రణాళిక నెరవేర్చుటకుగాను నీవు ఓర్పు / సహనము కల్గి దేవునిపై ఆధారపడి యుండుము.

గమనిక : ప్రఖ్యాతి గాంచిన ఒక మత బోధకుడు ఈ విధముగా ప్రబోధించెను. మన జీవితము కొరకైన దేవుని చిత్తమును నెరవేర్చటానికి జ్ఞానము కల్గియుంటేనే మన కొరకై ఎల్లప్పుడు ఎన్నిక చేసికొనెడిదియే ఆయన చిత్తము. దానిని చేయటానికి ఎన్నుకుంటాము, అదే దేవుని చిత్తము.

1. దేవుని చిత్తము కాని రెండు సంగతులను తెలియ చేయుము ?

2. నీ జీవితము కొరకై దేవుడొక ఖచ్చితమైన ------------------------ కల్గి ఉన్నాడు. అది తన ------------------------------- తిరుగుచూ యుండును.

3. దేవుని అనుమతించే చిత్తమును క్లుప్తముగా వివరించుము.

4. 1 పేతురు 5 : 10 ప్రకారము క్రైస్తవులు శ్రమ గుండా వెళ్ళునట్లుగా దేవుడు అనుమతించును. దానివల్ల లభించే అధికమైన ---------------------------------.

5. ప్రతియొక్కరు తమ స్వంత నిర్ణయములు గైకొనునట్లు నీ దేవుడు సర్వమానవాళికి స్వచిత్తమునను గ్రహించి యున్నాడు. కాని దేవుడు ఒక వ్యక్తికి రక్షణగాని నడవవలసిన మార్గమును గాని అనుగ్రహించునపుడు అతడు దానిని తిరస్కరించినట్లయితే దాని ఫలితము :

ఎ)

బి)

సి)

డి)

6. ప్రతియొక్కరి యెడల ఆయనొక సాధారణచిత్తమును కల్గియున్నాడు. మన నిమిత్తమై ఆయన ఖచ్చితమైన చిత్తమును జాబితాగా తెలియచేయుము.

ఎ)



బి)

సి)

డి)

ఇ)

ఎఫ్)

జి)

7. క్రైస్తవుని యొక్క జీవితమునకు గల దేవుని చిత్తమును క్లుప్తముగా వివరించుము. నీ జవాబునకు ఆధారముగా లేఖన వచనమును తెలియచేయుము.

8. దేవుని చిత్తమును నెరవేర్చుటకును మరియు ఆయన మార్గములను తన జీవితము కొరకై గైకొనుటకును విశ్వాసి జీవితమునందు బలముగా నుండవలసినవేవి ?

ఎ)

బి)

సి)

9. దేవుడు తన మార్గమును నీకు తెలియపరచుటకు ముందుగా (ఖచ్చితమైన చిత్తము) ఏది సంభవించ వలసి యున్నది ?

10. దేవుని సామాన్యమైన చిత్తము మరియు ఖచ్చితమైన చిత్తము (ప్రణాళిక) మధ్యగల తేడాను క్లుప్తముగా వివరించుము.

11. ఈ పాఠము యొక్క ప్రధాన ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

కంఠత వాక్యము : వీటిని పేజీకి వెనుక వైపు వ్రాయుము.

రోమా 12 : 1-2

1 పేతురు 3 : 17

2 పేతురు 3 : 9

తప్పొప్పులను గుర్తించుము : నీ జవాబులను వివరించుము.

1. శారీరక (భౌతిక) లేక భౌగోళిక కార్యములు దేవుని చిత్తము జరిగించ వలసి యున్నది.
2. జరుగనైనున్న వాటిని దేవుడు ముందుగనే నిర్ణయించెను కాని మానవుని స్వచిత్తము ఈ పరిధిలోనికి రాదు.
3. క్రైస్తవుని జీవితములోని సమస్యలు ఎల్లప్పుడూ తాను చేసిన పాప ఫలితమే.
4. ఈ పాఠ్యాంశమునకు లేక మరి దేనికైనా సంబంధించిన ఏవేని సందేహములున్నట్లయిన ఇచ్చట వ్రాయుము.